



# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం, 10 జనవరి 2024 5 పేజీలు


## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్:** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్



తో కలిసి పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమంగా తరలించడాన్ని నియంత్రించేందుకు పోలీసు, రెవెన్యూ, గనుల శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు



తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలించే ప్రాంతాలను 24 గంటలు పర్యవేక్షించాలని, వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల యజమానులకు 2సార్లు జరిమానా విధించాలని, అయినప్పటికీ అక్రమ రవాణాను కొనసాగిస్తే కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ప్రాంతాలైన కాలేజ్రోడ్, పాత మంచిర్యాల, ముల్కల్ల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ అధికారి బాలు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఈ. ఈ. వెంకటేశ్వర్లు, ఎ.సి.పి.లు, తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, మంచిర్యాల, హాజీపూర్ తహశిల్దార్లు కె.వై.ప్రతాప్, శశికుమార్, భూగర్భ జల శాఖ అధికారి గణేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్. ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి





### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్మిల్లర్లతో సి.ఎం.ఆర్. ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 వానాకాలం సంబంధించిన సి.ఎం. ఆర్. లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రబీలో 45 వేల మెట్రిక్ టన్నులు, ఖరీఫ్లో 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత సి.ఎం. ఆర్. పంపించవలసి ఉందని, త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని తెలిపారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని, 20 రోజులు ఎలాంటి సెలవులు లేకుండా పూర్తి సమయం మిల్లులు నడిపించాలని తెలిపారు. రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. పెండింగ్ ఉన్నట్లయితే మళ్ళీ ధాన్యం కేటాయించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని రైస్ మిల్లుల యజమానులు లక్ష్యాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, కూలీలు, ఇతర కారణాలు లేకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రతి మిల్లుకు కేటాయించిన లక్ష్యాల వారిగా పరిశీలన చేసి సి.ఎం.ఆర్. పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మిల్లుల నుండి సి. ఎం.ఆర్. పంపించే వాహనాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సంబంధిత అధికారులు పరిశీలన చేయవలసి ఉంటుందని, గన్నీ సంచుల కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వచ్చే శుక్రవారం రోజున సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్యాల సాధనపై పరిశీలన చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాలేజ్రోడ్డులో చేపట్టిన మాతా శిశు ఆసుపత్రి, హాజీపూర్ మండలం గుడిపేటలో కొనసాగుతున్న వైద్య కళాశాల భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం మాతా శిశు ఆసుపత్రి, వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను రోడ్డు-భవనాల శాఖ ఎ.ఈ. అనూషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జనాభాకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంచి మరింత వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన వైద్య కళాశాల భవన సముదాయం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో వైద్య కళాశాల నిర్మాణంతో పాటు జిల్లా కేంద్రంలో చేపట్టిన మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణాన్ని 510 కోట్ల



రూపాయల వ్యయంతో చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్య కళాశాల భవన సముదాయం నిర్మాణ పనులను అక్టోబర్ లోగా పూర్తి చేయాలని, మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం

**శ్రీరాంపూర్, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి అవగాహన సదస్సును కార్పొరేట ్(ఐటీ) హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి సంజీవరెడ్డి, డిజిఎం (ఐటి) కార్పోరేట్ ఎం.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తముగా ప్రస్తుత కాలములో అందరూ తమ వృత్తులలో, ఆర్థిక లావాదేవీల కోసం మొబైల్ మరియు కంప్యూటర్ల ద్వారా ఇంటర్నెట్ ను ఉపయోగిస్తున్నారని, ఈ క్రమంలో కొంత మంది సైబర్ మోసం ద్వారా మన యొక్క గోప్యమైన వివరాలను సంపాదించి చాలా మందిని మోసం చేస్తున్నారని, మన కోల్ ఇండస్ట్రి నందు ఇలాంటి సైబర్ మోసాలను అరికట్టడం కోసం మినిస్ట్రీ ఆఫ్ కోల్ హోం ఎఫైర్స్ నుండి వచ్చిన ఆదేశాల మేరకు జాతీయ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సింగరేణి ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వార సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకొని మన సంస్థ మరియు ఉద్యోగుల వివరాలను మరియు రోజువారీ మనం చేసే ఆర్థిక లావాదేవీలు మరియు ఇతర ముఖ్యమైన సమాచారాన్ని కాపాడుకోవాలని తద్వారా సింగరేణి సంస్థకు మరియు వ్యక్తిగతంగా



ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్త పడొచ్చు అని తెలిపారు. అనంతరం డిజిఎం (ఐటీ) ఎం.శ్రీనివాస రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ నందు గల వివిధ విషయాల గురించి అధికారులకు మరియు ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో %ూూ్శ +వీ% శ్రీ కె రఘు కుమార్, %ూ+వీ% ఫైనాన్స్ శ్రీ మురళీధర్, %ూ్రా% 1 అండ్ %ూ్రా 3 ెూ% గ్రూప్ గనుల ఏజెంట్ శ్రీ గోపాల్ సింగ్ , డీజీఎం పర్సనల్ శ్రీ పి అరవింద రావు , %ణ+వీ ×జుణ% శ్రీ చిరంజీవులు, శ్రీరాంపూర్ ఏరియా ఐటి %ూణ% శ్రీ శ్రీనివాస్, అన్ని గనుల మేనేజర్లు విభాగాల అధిపతులు, అన్ని గనుల విభాగాల ఉద్యోగులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాలను ఎస్టి జాబిత నుండి తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**- ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ హెచ్చరిక.**

**బోథ్; జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
లంబాడాలను ఎస్టి జాబిత నుండి తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని,ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలో తుడుం దెబ్బ నూతన కమిటీ ఎన్నుకున్నారు.అట్టి కార్యక్రమానికి హాజరైన తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్,ఆదిలాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు మాట్లాడారు. చట్ట బద్దత లేని లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించే వరకు రాజ్యాంగ బద్దంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను హెచ్చరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ను విరుద్దంగా చట్ట సభలో ఆమోదంలేని లంబాడాల వలన తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్ లో ఆదివాసీ లకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మా పోరాటానికి ప్రజా రాజకీయ న్యాయపోరాటాలను కలుపుకుంట శాస్త్రియ పద్ధతిలో ఉద్యమాన్ని



కొనసాగిస్తామన్నారు. ఆదివాసీ గుడాలలో కనీస నీటి సౌకర్యాలు రోడ్డు వైద్య, వ్యవస్థ పై జిల్లా ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే తగు చొరవ తీసుకొని శ్రద్ధ చూపాలని కోరారు. ప్రజా పోరాటం తో ఎన్ని అంతరాలు ఎదురైన ఉద్యమాన్ని ఉద్యమాన్ని కొనసాగిస్తామని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు,నాయకులు, పాల్గొన్నారు.

## సింగరేణి స్థాయి అధికారుల క్రికెట్ పోటీల్లో బెల్లంపల్లి రీజియన్ జట్టు విజేత

**- అభినందించిన ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి**

**శ్రీరాంపూర్, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
కొత్తగూడెంలోని రుద్రంపూర్ లో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి సీనియర్ మరియు జూనియర్ అధికారుల క్రికెట్ పోటీలలో బెల్లంపల్లి రీజియన్ జట్టు విజేతగా నిలిచింది. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి వీరిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ %చీ% బలరాం గారు ఉద్యోగులకు మరియు అధికారులకు కల్పిస్తున్న సౌకర్యాలను, సదుపాయాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని క్రీడల్లో పాల్గొని వారి శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని తద్వారా కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రీజియన్ తరపున క్రికెట్ పోటీలలో పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా అధికారులు అబ్దుల్ ఖాదీర్ (సీనియర్ జట్టు కెప్టెన్), డాక్టర్ లోకనాథ్ రెడ్డి (జూనియర్స్ జట్టు కెప్టెన్), ఇతర



క్రీడాకారులు డాక్టర్ పి రమేష్ బాబు, కె వెంకటేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్రీధర్, రాజేందర్, కిరణ్ కుమార్ లను ఏరియా మేనేజర్ బి సంజీవరెడ్డి అభినందించడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తలమడుగు జడ్పిటిసి

**తలమడుగు, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రానికి ఇటీవల సీఎంగా అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం రోజు హైదరాబాదులోని సెక్రటేరియట్



లో తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పిటిసి వెంట మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవు దీనంగా ప్రకటించాలి.

**నేరడిగొండ, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని కోరుతు,లంబాడీల ఐక్య వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన,ప్రజావాణి లో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 15 న సేవాలాల్ మహారాజ్ జయంతిని రోజు సెలవు ప్రకటించాలని కోరారు.అదేవిధంగా ఫిబ్రవరి 15న క్యాలెండర్ లో సెలవు దినంగా ఎక్కించాలని కోరారు.అట్టి జయంతిని గిరిజన లంబాడిలు ఓకే రోజు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట లైవ్ నాయకులు పాండు,ఉన్నారు

## మహాలక్ష్మీ వాడ యూత్ ఆధ్వర్యంలో అక్షింతల పంపిణీ, అన్నదానం కార్యక్రమం

**లక్షెట్టిపేట, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
పట్టణంలోని మహాలక్ష్మి వాడ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హనుమాన్ ఆలయం వద్ద అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ



రాముని అక్షింతలను అందుకున్నారు. యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో వంటలు తయారు చేసి భక్తులకు వడ్డించారు. అంతకుముందు పలు ప్రత్యేక పూజలు, భక్తి పాటలతో అయోధ్య శ్రీ రాముని పట్ల తమ భక్తిని చాటుకున్నారు. అందరూ అన్ని మతాలను సమానంగా చూడాలని, దేశంలో మత సామరస్యాన్ని చాటాలని మహాలక్ష్మి వాడ పెద్దలు ప్రజలందరికీ సూచించారు. అన్నదానం అన్ని దానాల కంటే గొప్పదని, మహాలక్ష్మి వాడ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు.

## భారత తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 193వ జయంతి

**కడెం జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలం లింగపూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ భారత తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 193వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగ తను చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనరిటి మండల నాయకులు మహమ్మద్ సలీం, అబ్దుల్ రహీమ్ షేక్ వహాబ్, ఉపాధ్యాయులు కుచన్‌పల్లి శ్రీనివాస్, గంగారాం, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**కాగజ్ నగర్, 9 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 23 రాష్ట్రాల్లో వీరి సేవలు దిగ్విజయంగా కొనసాగుతున్నవి విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, తెలుసుకోవాలనే కుతూహలం ప్రేరేపించడం , సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించే విధంగా ప్రయోగాత్మకమైన బోధన ద్వారా ప్రతి ఒక్క గ్రామీణ ప్రాంత విద్యార్థికి సైన్స్ లో ఉన్న మెలకువలను నేర్పడానికి,సైన్స్ పరిజ్ఞానం విస్తృతం చేయడానికి కృషి చేస్తున్నది. అగస్త్య ఫౌండేషన్ వీరు రాష్ట్రస్థాయిలో 1.మొబైల్ సైన్స్ ల్యాబ్ 2. సైన్స్ సెంటర్ 3. లాబ్ %శీఅ% బైక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు నేడు నిర్మల్ జిల్లాలో ఆగస్త్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో మొబైల్ సైన్స్ సేవలు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించడం జరిగింది. జిల్లాలో ఎంపిక చేసిన తొమ్మిది పాఠశాలలో ఆగస్త్యా ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ లాబ్ సేవలు 2500 మంది విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని ఒక ఏడాది కాలంలో ఈ ల్యాబ్ ఎంపిక చేయబడిన 9 పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి దగ్గరికి పదిసార్లు విసిట్ చేసి వారిలో ఉన్న సైన్స్ లోని మెలకువలను విద్యార్థులకు స్వయంగా ప్రయోగ పూర్వకంగా నేర్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ సైన్స్ ల్యాబ్ %చీ+టా% ద్వారా మన జిల్లాలోకి రావడం శుభ పరిణామం అని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైన్స్ లో ఉన్న మెలకువలు తెలుసుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని , దీనికోసం ఆగస్త్యా ఫౌండేషన్ నిరంతరంగా వారి సేవలు జిల్లా స్థాయిలో వినియోగించు కోబోతున్నామని తెలిపారు . ఈ ఫౌండేషన్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా %అత్వశ్రీ% వారి ఆర్థిక సహకారం తో పనిచేస్తుంది అని



అన్నారు. మొబైల్ సైన్స్ ల్యాబ్ లో విద్యార్థులకు వారి చెంతకే వచ్చి ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని, దీనిని అందరూ సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. అలాగే ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తామని అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విషయ ఉపాధ్యాయులు అన్ని విషయాల్లో అవగాహన పెంచుటకు అందరూ చక్కగా కృషి చేస్తున్నారని కొనియాడారు... విద్యార్థులతో మాట్లాడి, ప్రయోగాలపైన వారి యొక్క అనుభవాలను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆగస్త్యా ఫౌండేషన్ జనరల్ మేనేజర్ బలరాం , ఏరియా మేనేజర్ శ్రీదేవి , మండల విద్యాధికారి శంకర్ , విద్య శాఖ సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీదేవి, నర్సయ్య , ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పద్మ %యూ=శా% సోఫినగర్ ప్రిన్సిపల్ గంగా శంకర్ , %ఖ+దీఎ% స్పెషల్ అఫిసర్ లతా దేవి,సుజాత , వివిధ సంఘాల బాధ్యులు ,జిల్లా లోని అన్ని సబ్జెక్ట్ ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించనీ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**- భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ**
**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 9 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యని మండలంలో పనిచేస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల %ఎబౌూ%, ప్రాథమిక పాఠశాల %వీూూ% లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కొంతమంది సమయపాలన పాటించకుండా గైరాజరీ అవుతూనారు ప్రభుత్వ నిబంధనాల ప్రకారం పాఠశాలకు హాజరు కాకుండా ఉపాధ్యాయులు తన సొంత అవసరాల నిమిత్తము పనిచేస్తూ పాఠశాల కు సరిగ్గా రావటం లేదు అంతేకాకుండా సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారు ఇతర జిల్లాల నుండి రాకపోకలు చేస్తూ తమ విధులకు గైర్హాజరు అవుతున్నారు అంతేకాకుండా కొంతమంది ఉపాధ్యాయులు తమ స్థానంలో ప్రైవేటు వ్యక్తులను నియమించు కొని ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత పనులకు వెళుతున్నారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఫేక్ నెట్వర్క్ తోటి తంబు వేసుకొని తమ రిజిస్టర్లో హాజరు వేసుకుంటున్నారు ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో విద్యార్థులకు నష్టం జరుగుతున్నది అంతేకాకుండా ఎస్ఆర్పిలు యంఇఓ డి ఇ ఓ పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది



ఉపాధ్యాయులు తమ ఇష్టారాజ్యంగా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు కావున సమయపాలనం పాటించని ఉపాధ్యాయులపై ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని పాఠశాలకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తా ఉన్నది లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో తిర్యని మండల ఉప అధ్యక్షులు బోర్కుంట పార్థు మండల సాహాయ కార్యదర్శి రేకల గణేష్ నాయకులు చిందం రంజిత్ వేముల గురు. భారత్ పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**భైంసా, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
భైంసా మండలం మాంజ్రి గ్రామానికి చెందిన వినీత్ (23) యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు మండల ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం కుటుంబాల కలహాల కారణంగా సోమవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిపోయి భైంసా-నాందేడ్ రహదారి సమీపంలో గల నీటి మడుగులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# టాస్క్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 9 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
నిరుద్యోగ యువతి యువకులు టాస్క్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో జిల్లా ఎగ్జామినేషన్ అధికారి ఉదయ బాబుతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని టాస్క్ వారి బేసిక్ ఐటీ స్కిల్, సాఫ్ట్ స్కిల్ తరగతులను



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్క్ ద్వారా ప్రతి ఒక్కరూ టెక్నికల్ జ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. టాస్క ఈ శిక్షణలో కాకుండా అనేక రకమైన కంప్యూటర్ సంబంధిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ టాస్క్ సేవలు సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రీజినల్ సెంటర్ మేనేజర్ సాయి కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచరిస్తున్నదనే సాకు తో తూనికకు సేకరణ నిలిపివేసే ఆలోచన ఆదివాసుల కడుపు కొట్టడమే.

**- సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 జనవరి సూర్య మేజర్ న్యూస్ :**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో తూనికకు సేకరణ వ్యవసాయం తర్వాత రెండవ పంటగా , ఆదాయ వనరుగా ఉంది. జిల్లాలో రెండు ఫారెస్ట్ డివిజన్ లు ఉన్నాయి. గతంలో ఆసిఫాబాద్ లో 12యూనిట్లు, కాగజ్ నగర్ డివిజన్ లో 13యూనిట్లు ఉన్నాయి. అటవీ జంతువులు ఇతర కారణాలు చూపిస్తూ తెలంగాణరాష్ట్రం ఏర్పాటు అయిన నుండి యూనిట్ లను తగ్గిస్తూ వచ్చారు. గత సీజన్



లో ఆసిఫాబాద్ లో 2యూనిట్ల కు, కాగజ్ నగర్ లో 13 యూనిట్ల కు చివరి నిమిషంలో టెండర్లు పిలవడం తో ఆకు సేకరణ కూడ తగ్గింది. ఈ సంవత్సరం కూడ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పెద్దపులులు సంచరిస్తున్నాయని తూనికకు సేకరణ రద్దు చేయాలని ప్రభుత్వానికీ సిఫారసులు చేస్తుందని ఇదీ సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. జిల్లా లో తూనికకు సీజన్ లో 30 వేల కుటుంబాలు ఆకు సేకరించి ఆదాయం పొందుతున్నాయి అని అన్నారు. సేకరణ నిలిపివేస్తే ఆ కుటుంబాలు ఉపాధి కోల్పోతాయని, ప్రభుత్వ ఆదాయానికి కూడ నష్టం వస్తుందని, ఆకు సేకరణ పై ఆధారపడిన బీడీ పరిశ్రమ కూడ నష్ట పోతుందని అన్నారు. తునికాకు మన దేశం నుండి విదేశాలకు సైతం ఎగుమతి అవుతుందని అధికారుల చర్యల వల్ల విదేశి మారక ద్రవ్యం కూడ మనం కోల్పోతామని కావున పెద్దపులి సాకుతో తునికాకు సేకరణ నిలిపి వేయాలనే ఆలోచన విరమించుకోవాలని , తూనికకు టెండర్లు వెంటనే పిలవాలని, ఆకు సేకరణ పనులు ప్రారంభించాలని కోరారు..ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తిక్ పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు నేత్ర వైద్య శిబిరంను ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపిఎస్**

**కాగజ్ నగర్, 9 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, హనుమకొండ వారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు నేత్ర వైద్య శిబిరం ను ఈ రోజు టౌన్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపిఎస్ గారు పాల్గొని , ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసుల కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించమని, పోలీసు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే పోలీసులు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో టీవీ, మొబైల్ అధికంగా వాడడం వల్ల కంటి సమస్యలు అధికంగా అవుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత జీవితంలో ఆరోగ్యం కోసం రోజుల్లో ఒక గంట అయినా వ్యాయామం కోసం సమయం కేటాయించాలని కోరారు. డిజిటల్ ఆటల నుండి గ్రౌండ్ లో ఆటలు వాడే అలవాటును పిల్లలకు వారి తల్లిదండ్రులే అలవార్చాలని పేర్కొన్నారు. త్వరలో ఈ కంటి వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ లో



కూడా నిర్వహించనున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు ఎస్పీ గారు , డిఎస్పీ, సిఐ లు , కాగజ్నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఐ లు ఎ.ఎస్.ఐ., హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్స్, హోంగార్డ్స్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, కాగాజ్ నగర్ టౌన్ సీఐ బుద్దే స్వామి, కాగాజ్ నగర్ రూరల్ సిఐ నాగరాజు, సీనియర్ ఆప్తమాలజిస్ట్ అశోక్, కోఆర్డినేటర్ మహేందర్ , కౌన్సిలర్ అజయ్, ఎస్.ఐ లు అంజన్న, శ్రీకాంత్, కళ్యాణ్ , రామన్ కుమార్, సోనియా మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నంబర్ ప్లేట్లు లేని 7 బైక్లు సీజ్

**- 67 ఇ-చలాన్స్,**

**- 01 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**

**బెల్లంపల్లి టౌన్, జనవరి 9 సూర్య మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి పట్టణ కేంద్రం లో రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ స్పెషల్ డ్రైవ్ బెల్లంపల్లి ఏసీపీ సూచనల మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ బన్సీలాల్ నేతృత్వంలో



ఎస్ ఐ ప్రవీణ్ మరియు సిబ్బంది తో కలసి పట్టణం లోని ప్రధాన కూడళ్ళు లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్ళతోపాటు, శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించినారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ బన్సీలాల్ తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖిలో ఎస్సై ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో మధ్యాహ్నం భోజనం బిల్లులను వెంటనే చెల్లించాలి





**- టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ. స్వామి.**

**కాగజ్ నగర్, 9 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
గత ఐదు మాసాల నుండి పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజనం బిల్లులను వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ తలమడుగు మండల మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో రాక మధ్యాహ్నం భోజన కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని, అప్పులు చేస్తూ పప్పు కూరలు పెట్టే పరిస్థితులు వచ్చాయని, పాఠశాలలలో పౌష్టిక ఆహారం అందించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని దానిలో భాగంగా గత ఐదు మాసాల నుండి బకాయి పడిన మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే మంజూరు చేసి ,మధ్యాహ్న భోజన కార్మికులకు కాస్త ఉపశమనాన్ని కల్పించాలని , కార్మికుల వేతనాన్ని మూడు వేల చొప్పున నెలవారీగా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులకు, కేజీబీవీ సిబ్బందికి గత రెండు నెలల నుంచి వేతనాలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి వేతనాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.

**తలమడుగు టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**
సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ తలమడుగు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కాల్లె నాగేశ్వర్ ప్రధాన కార్యదర్శిగా జాదవ్ విజయ్ ఉపాధ్యక్షులుగా ఎస్ చిన్నయ్య, కె. ప్రజ్ఞ జ్యోతి ,కోశాధికారిగా రాథోడ్ రవీందర్ , కార్యదర్శులుగా కే. లింగన్న, కే శంకర్ ఎ. సురేష్ , కె విజయ కుమారి , ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కాంతారావు సభ్యులుగా విజయ్ సింగ్, దివాకర్ , పత్రికా కన్వీనర్ గా శంకర్రావు, సాంస్కృతిక కన్వీనర్ గా కె.ఆనందరావు, మహిళా కన్వీనర్ గా ఎస్ .లక్ష్మి... సోషల్ మీడియా కన్వీనర్ గా అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అశోక్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, విజయ్.. ఉపాధ్యక్షులు చిన్నయ్య కోశాధికారి రవీందర్ కార్యదర్శి శంకర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పలువార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ భుజంగరావు

**బెల్లంపల్లి టౌన్, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ భుజంగరావు సిబ్బందితో కలిసి స్థానిక 18వ వార్డులో పర్యటించారు. పలువురు బస్తీ వాసులు వార్డులలో లోపించిన పారిశుద్ధ్య సమస్యలపై ఆయనకు



విన్నవించడంతో నేడు వార్డులో పర్యటించారు. వార్డులో పారిశుద్ధ పనులను ముమ్మరంగా చేపట్టారు. కాలనీవాసులు మాట్లాడుతూ.. సమస్యలు విన్న వెంటనే వార్డులో సందర్శించి పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మున్సిపాలిటీ కమిషనర్ మనకు ఉండడం నిజంగా మన బెల్లంపల్లి ప్రజల అదృష్టమని ఎన్నడూ ఏ మున్సిపల్ కమిషనర్ చెప్పిన వెంటనే వార్డులలో పర్యటించిన సందర్భాలు చాలా తక్కువ అని అందుకే కమిషనర్ భుజంగరావు కు ప్రత్యేక ధన్యవాదాలు ప్రజలు అంటున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలపాక శ్రీనివాస్ పోచంపల్లి హరీష్ అంతరంగిక శంకరయ్య శానిటేషన్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ శ్రీరామ అక్షింతల పంపిణీ ప్రారంభం

**రెబ్బెన, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 12.20 గంటలకు జరిగే విగ్రహ ప్రతిష్టకు గాను గొలేటి టౌన్షిప్ లొ మంగళ వారం నుంచి అక్షతల పంపిణీని ప్రారంభించినట్లు గొలేటి కోదండ రామాలయం కి అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను రామాలయంలోనీ శ్రీరాముల విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించిన అనంతరం గొలేటి గ్రామంలోని దుబ్బగూడ లో ప్రతి ఇంటికి అక్షతల పంపిణీ ప్రారంభించాము అని శ్రీ రామఆంజనేయ భక్తులు తెలిపారు. పవిత్ర అక్షతల పంపిణీ కార్యక్రమం ఈ నెల 15 మకర సంక్రాంతి



వరకు దేశంలో కొనసాగుతుందని గొలేటి శ్రీరామఆంజనేయ భక్తులు తెలిపారు.

సూర్య
బుధవారం, 10 జనవరి 2024

# ఆడపడుచులకు ఇందిరమ్మ కానుకకు సర్కారు కసరత్తు...






- వధువుకు రూ.లక్ష ఆర్థిక సాయం
- ఆర్థిక సాయం తోపాటు తులం బంగారం అందించేందుకు సర్కారు కసరత్తు
- పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమం, ఫైనాన్స్ విభాగాల అధికారులకు ఆదేశాలు
- కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేసే చాన్స్
- కొన్ని పాత స్కీమ్‌లకు సవరణలు

**ఆదిలాబాద్ జనవరి 9, సూర్య మేజర్ న్యూస్ :**
మేనిఫెస్టోలో ఇచ్చిన 'ఇందిరమ్మ కానుక' హామీ అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. నిరుపేద ఆడపడుచులకు వివాహ సమయంలోరూ.లక్ష ఆర్థిక సాయంతో పాటుతులం బంగారం సైతం అందించేందుకు కసరత్తు మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 'ఇందిరమ్మ కానుక' అమలుపై కసరత్తు ప్రారంభమైంది. నిరుపేద ఆడపడుచులకు వివాహ సమ యంలో రూ.లక్ష ఆర్థిక సాయంతో పాటు తులం బంగా రం కూడా అందజేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హైలెట్ చేసింది. దీన్ని వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని క్షేత్రస్థాయి లీడర్ల నుంచి ప్రపోజల్స్ రావడంతో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా సగటున కల్యాణ లక్ష్మి స్కీమ్ ను ఎంత మంది తీసుకుంటున్నారు? గతంలో ఎంత బడ్జె ట్? తులం బంగారం అదనంగా ఇవ్వడం వల్ల అయ్యే అదనపు ఖర్చు ఎంత? అనే అంశాలపై వెంటనే అంచనా రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను కోరింది. ఈ స్కీమ్ అమలుపై పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమం, ఫైనాన్స్ విభాగాల అధికారులు కూడా అభిప్రాయాలను నివేదిక రూపంలో ఇవ్వాలని సర్కార్ దీంతో అధికారులు ఇందిరమ్మ కానుకపై అధ్యయనం మొదలు పెట్టారు. బడ్జెట్ ప్రణాళిక సిద్ధమై, ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే, కొత్త ఆర్థిక సంవత్సరం నుంచే నూతనంగా పెళ్లైన మహి ళలకు అందజేయనున్నట్లు తెలిసింది. బీసీ, ఎస్సీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు కూడా ఈ స్కీమ్ అంచనాపై లెక్కలు వేస్తున్నారు. పూర్తి స్థాయి అంచనా తయారైన తర్వాత ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఓ అధికారి తెలిపారు.

### సంక్షేమ పథకాల సవరణ...

గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను సవరించనున్నట్లు తెలిసింది. పథకాల ఇంప్లిమెంట్ ను పకడ్బ దీగా అమలు చేసేందుకు పేర్లను సవరించడమే కాకుండ టెక్నాలజీతో ప్రత్యేక వ్యవస్థ కూడా అందుబాటులోకి తీసుకున్నారు. రైతు బంధును రైతు భరోసా, ఓవర్సీస్ స్కాలర్ షిప్ లను అంబేద్కర్ అభయ హస్తం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంలో ఇందిరమ్మ ఇండ్లు, బీసీ, దళిత బంధులను స్థానాల్లోనూ కొత్త స్కీమ్ లను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుంది. మేనిఫె స్టోలో పొందుపరిచిన హామీలను మెజారి టీ ప్రజలకు మేలు చేసేలా స్కీమ్స్ రూపం లో తీసుకువస్తామని ఓ మంత్రి తెలిపారు.

### గతంలో బడ్జెట్ ఇలా..

గత సర్కార్ కల్యాణ లక్ష్మి పేరిట ఈ స్కీమ్ ను ఇంప్లిమెంట్ చేయగా, 2014ం15 లో రూ. 230 కోట్లు, 2016-17 లో రూ.738 కోట్లు, 2018 లో రూ.1,450 కోట్లు, 2021 సెప్టెంబరు లో రూ.5.5 56.54 కోట్లు, 2023-24 లో రూ.2 వేల కోట్ల బడ్జెట్ ను ఖర్చు పెట్టినట్లు ప్రభుత్వ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది వరకు ఈ పథకానికి 13,18,983 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 11,62,917 మందికి అందినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు అదనంగా తులం బంగారం కూడా యాడ్ చేయడంతో బడ్జెట్ ను రెట్టింపు స్థాయిలో పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# విద్యా ప్రాముఖ్యత పై కళాజాత బృంద తో విద్యార్థులకు అవగాహన.

**ఆదిలాబాద్ జనవరి 09 సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ సంస్కృతిక శాఖ ఆదిలాబాద్ జిల్లా బృందం నాయకుడు చాహకటి రవి,ఆధ్వర్యంలో విద్యార్థులకు




చెడు అలవాట్ల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టాలనే ఉదేశ్యంతో విద్యా యొక్క ప్రాముఖ్యత, గురించి కళాజాత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయ్ రావు,ఎస్ఎంసి చైర్మన్ సురేష్ గైక్వాడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ జోషి,ఉపాధ్యాయ బృందం, షి టీమ్ బృందం, కళాకారుల బృందం పాల్గొన్నారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి జిల్లా పేరును నిలబెట్టాలి.ఎంపి,సోయం

# రిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ రాళ్ల సమస్యకు ప్రత్యేక వైద్యం.

**ఆదిలాబాద్ జనవరి 09 సూర్య మేజర్ న్యూస్ :**
రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వైద్యులు జిల్లా పేరును నిలబెట్టాలని ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్,కోరారు సోమవారం రిమ్స్ మల్టి సూపర్



స్పెషాలిటీ ఆసుపత్రిలో అదుకినిక టెక్నాలజీ కూడిన యంత్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న ప్రజలకు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆధునిక టెక్నాలజీ యంత్రం ద్వారా ఎలాంటి ఆపరేషన్ లేకుండానే కిడ్నీలోని రాళ్ళను తొలగించడం జరుగుతుందన్నారు.అట్టి వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా కిడ్నీ రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారికి ఇదొక శుభవార్త అని అన్నారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్, వైద్యులు నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
మండల బోథ్ మండల ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నూతన కమిటీని బోథ్ మండల కేంద్రంలో మంగళవారం బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు అధ్యక్షతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.బోథ్ మండల తుడుం దెబ్బ అధ్యక్షులుగా కనక అమృత్ రావు.కార్యనిర్వహణ అధ్యక్షులుగా రామెల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులుగా మంగరపు మహేష్, మాడవి మనోహర్,సంగెపు శంకర్,ప్రధాన కార్యదర్శి గా సెడ్మాకి సురేష్,కోశాధికారిగా మండడి రాము,కార్యదర్శులుగా ఆత్రం మోహన్, ఆత్రం సుంగన్న,నల్లాల శ్రీకాంత్, ప్రచార కార్యదర్శులు గా. అర్క అవినాష్, నైతం కేశవ్.గేడం దేవరావు. పంద్రం సోనేరావు. సాంస్కృతిక కార్యదర్శి మాడవి లాలురామ్.సలహా దారులు ఆడేం



భీంరావ్.మాడవి గంగారాం. రామెల్లి భోజన్న గా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# శోభయమానంగా శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర

**బోథ్, జనవరి 09, సూర్య మేజర్ న్యూస్ :**
బెజ్జూర్ మండలంలోని కుష్ణపల్లి గ్రామంలో మంగళవారం గ్రామస్తులు పవిత్ర అయోధ్య శ్రీరాముని స్పర్శ అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని కాషాయ తోరణాలు,జెండాలతో ముస్తాబు చేశారు.గ్రామస్తులందరూ బాజా బజంత్రీలతో శ్రీరాముని అక్షింతలను ఎదుర్కొని అక్షింతలను



ఎంతో సుందరంగా అలంకరించిన పల్లకిలో ఉంచి శోభయాత్ర నిర్వహించారు.శోభాయాత్ర ఆసాంతం ఎంతో ఉల్లాసంగా కొనసాగింది.గ్రామంలోని పిల్లలు,పెద్దలు అందరూ కాషాయ



కండువాలు వేసుకొని జెండాలు చేత భూని జైశ్రీరామ్ అనే నినాదాలతో ఊరంతా హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.